Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 30-12-42 ★ No. 242

ఫ్రెంచి సోమలిలాండు మిత్రమండలిపక్షం చేరెను

ట్యూనిషియా

(4)

మిత్రసేన వెనుకకు పోయి స్థిరపడుట

మెజ్జెజ్ ఎల్ బాబు సమీపమున యుద్ధఫలితం

దక్షిణ ట్యూనీసియాలో క్రొత్త జర్మను సేనలు

లండను, డిసెంబరు 29:—

ఉత్తర ట్యూనీసియాలో మెజ్జెజ్ ఎల్ బాబుకు ఆరుమైళ్లు ఈశాన్యమున కొండ మీద జరిగిన యుద్ధముయొక్క ఫలితము తెలియవచ్చినది. మిత్రమండలి కష్టపడి కొండయొక్క క్రిందిభాగములను ఆక్రమించెను. కొండ శిఖరభాగమునుండి శత్రువును త్రోలివేయజాలకపోయెను. శత్రువుపైనుండి క్రమంగా కొండ క్రిందిభాగమునకువచ్చుట చేత కొండ క్రిందిభాగమును మిత్రమండలి సేన ఖాళీచేసి కొంతదూరము వెనుకకు తగ్గవలసి వచ్చినది. వెనుకకుతగ్గిన స్థలములలో ఈసేన స్థిరపడియున్నది.

దక్షిణట్యూనీసియా

దక్షిణట్యూనీసియాకు క్రొత్త జర్మను సేనలు వచ్చి ఫ్రెంచివారిపై తిరుగుదాడులు సలుపుచున్నవి. పొంటుడూఫాస్‌కు దక్షిణమున ఒక్కచోటతప్పితే ఈతిరుగుదాడులు కొంచెముకూడ ఫలప్రదముకాలేదు. అచ్చట మాత్రము శత్రువు కొంచెము ముందుకు వచ్చెను. ఫ్రెంచివారికి అమెరికనుఫైటర్లు విమానములు సహాయము చేయుచున్నవి. అమెరికను యుద్ధసామగ్రిసే వారు వాడుచున్నారు. శత్రువశమందున్న ఒకరోడును వారు ధేదించిరి.

సేబురదగానుండుటవల్ల ట్యూనీసియాలో పెద్దయుద్ధము సాగించుట కింకను వీలు పడుటలేదు.

శత్రునష్టం

మెజ్జెజ్ ఎల్ బాబుసమీపమున కొండను మిత్రమండలి చివరకు వదలిపెట్టినను శత్రువుకు విశేషమగు నష్టము కలిగించెనని తెలిసినది.

చైనా విదేశాంగ విధానం

(*)

చైనావత్రిక సూచన

లండను, డిశంబరు 28:—

చంకింగ్ అఫిషియల్ సెంట్రల్ చైనా యిలీ న్యూస్ (సోమవారం) ప్రకారం చైనా విదేశాంగవిధానం ఇల్లా ఉంటుందని తెలుస్తోంది. చైనా కేంద్రప్రభుత్వసమితి తొమ్మిదిరాజ్యాల ఒడంబడికకు విరుద్ధంగా పాశ్చాత్యరాజ్యాలతో చేసుకున్న ఒడంబడికలన్ని రద్దుచేసుకోవాలి. చైనీయుల హక్కులకు ప్రతిబంధకంగా ఉండే పాశ్చాత్య రాజ్యాలలో జరిగిన ఒడంబడికలన్నీ రద్దుచేసుకోవాలి. బలవంతపై నిబంధనలిలు గూడా కోరబడాలి. చైనాకు రాజ్యకాంక్ష లేదు ఆయుధవిసర్జనమును చైనాకోరును.

చైనా ఇంతకుపూర్వం పరిపాలిస్తూన్న రాజ్యభాగాలన్నీ చైనాకు మరల చేరవలెను. ఆసియాఖండంలో దేశాలపై చైనాకు ప్రత్యేక ఆధిక్యత ఉండవలెను ఉద్దేశం చైనాకులేదు. కాని ఈ దేశాలు పూర్వము వలెనే పాశ్చాత్యరాజ్యాల కాలనీల హోదా యందే ఉండుటకు చైనా ఇష్టపడదు స్వయం నిర్ణయాధికారము స్వతంత్ర ప్రభుత్వ సూత్రాల ననుసరించి ఈ దేశాల రాజకీయహోదా నిర్ణయించవలెను. విదేశాలలో ఉండే చైనీయుల విషయమై ప్రత్యేక సౌకర్యాలు కోరరుగాని ఆర్థిక విషయాల్లో సమానహక్కుల కోరెదరు.

కాక్సారులపై నిషేధము

మద్రాసు, డిశెంబరు 29:—

కాక్సారుల ప్రతిష్ఠాపనముపై విధించియుండిన నిషేధమును ఇండియా ప్రభుత్వము వారేకాక పంజాబు, బొంబాయి, సం॥ రాష్ట్ర ప్రభుత్వమువారు తొలగించిరి.

ఖార్కోవుకు 150 మైళ్లలో యుద్ధము

కాటల్నికోవో పట్టుపడినట్లు రషియను ప్రకటన

వివరితమగు జర్మను నష్టములు

మాస్కో, డిసెంబరు 29:—

వరోనెజురంగ ఉత్తరభాగమున రషియనులు ఖార్కోవుకు 150 మైళ్ల దూరమున కాంటిమిరావ్కా వద్ద నున్నారు. అచ్చట యుద్ధము సాగుచున్నది.

మాస్కో, డిశంబరు 29:—

ఖార్కోవు యూక్రేనురాష్ట్రములో అతిముఖ్యమగు కేంద్రము. యూక్రేను రాష్ట్రములో పంటలతిస్తారము. ఈ రాష్ట్రమును తిరిగి పట్టుకొనుటకు రష్యనులు ప్రయత్నము ప్రారంభింతురని యు, కాంటిమిరావ్కానుండి ఖార్కోవుపంకకు పురోగమనము సాగింతురనియు దలచుట కాధారము కలదు.

వరోనెజురంగ దక్షిణభాగములో మిల్లెరోవోకు పడమరగాస్టాలోబియస్కా వంకకు రషియనులు పోవుచుండుట మాడగా ఇచ్చటినుండికూడా యూక్రేనులో డానెట్టు నదివంకకు త్రోసుకొనిపోవుట వారి ఉద్దేశ్యమని స్పష్టమగుచున్నది. మిల్లెరోవోనుండి రాస్టావువంకకు పోవు రషియనుల నెదిరించు శత్రుసేనలకు సప్లయిలు సైనిక సహాయము యూక్రేనునుండియే పోవుచున్నవి.

కాబట్టి యూక్రేనురాష్ట్రమును రష్యనులు వశపరచుకొనదలచుట సహజము.

రషియనుల యుద్ధచాతురి

వరోనెజురంగంలో ఉత్తర దక్షిణములుగా పోవు వరోనెజు - రాస్టావు రైలు మార్గమునకును, స్టాలిన్‌గ్రాడునుండి పడమరగా ఇచ్చటికి వచ్చు రైలుమార్గమునకును మధ్య 200 మైళ్ల విస్తారమగు త్రికోణాకార ప్రదేశముకలదు. ఈ ప్రదేశములోపల రైలుమార్గములు లేవు. ఐనప్పటికిని ఈప్రదేశము మీదుగా వరోనెజు - రాస్టావు రైలు మార్గమువరకు రషియనులు లారీలమీదుగా సప్లయిలను సైనికులను కొని తేగలుగుటవారి చతురతకు నిదర్శనము.

జర్మనుల క్రొత్తసేనలు

జర్మనులీ రంగమునకు క్రొత్తసేనలు తెప్పించి బలమును తిరుగుదాడులు సాగించుచున్నారు గాని రష్యనులను ముందుకు రాకుండ ఆపగలుగలేదు.

యుద్ధవివరములు

రాయిటరు ప్రత్యేక విలేఖరి వృత్తాంతములో ఈ క్రింది వివరములు కలవు:—

"వరోనెజురంగ ఉత్తరభాగమున కాంటిమిరావ్కాకు నైరృతిగా, క్రిస్కా, రుడోవో ప్రాంతీయులు రషియనుల అధీనమునకు వచ్చినవి. క్రిస్కా, చెర్టకోవోకు 20 మైళ్ల దూరము. చెర్టకోవు, కూడ పట్టుపడినది. చెర్టకోవు, వరోనెజు-రాస్టావు రైలుమార్గం మీద కాంటిమిరావ్కా మిల్లెరోవోలకు మధ్యగానున్నది. కాంటిమిరావ్కా వాయవ్యమున కూడ యుద్ధములు జరిగెను. అచ్చట రషియనుల స్వాధీనమునకు వచ్చిన స్థలములలో వినోగ్రాడోవ్ కిలోల్, పాస్యుకోవులుకలవు.

వరోనెజురంగ దక్షిణభాగమున మిల్లెరోవును అన్నిపైపులను రషియను సేనలు క్రమముగా చుట్టివేయుచున్నవి. మిల్లెరోవోకు 5 మైళ్ల వాయవ్యమున గల టిర్నవాయిని జర్మనులు ఖాళీచేసిరి. నైరృతిగా 5 మైళ్ల దూరమున నున్న నోవోయాస్పాస్కోవయాను ఆదివారంనాడువదలుకొనిరి.

స్టాలిన్‌గ్రాడురంగం

స్టాలిన్‌గ్రాడురంగంలో డాన్‌వంపుకును వాల్గాకును మధ్య జర్మనుసేనలను నలువైపుల చుట్టివేసిన రషియను సైనిక వలయమును బయటినుండి డాన్‌వంపు దక్షిణ అగ్రమువద్ద కాటల్నికోవో ప్రదేశములో ఛేదించుటకు జర్మను ప్రయత్నము విఫలమై వదిలివెయ్యవలసి అచ్చట రషియనుల యుద్ధోద్ధతి ప్రారంభమయ్యెను. కాటల్నికోవోపట్టణమును తాము ఆక్రమించినట్లు రషియనులు నేడధికారపూర్వకమైన ప్రకటన చేసిరి. డాన్‌వంపుకును వాల్గాకునుమధ్య జర్మనులకు ఏర్పడిన బంధనమునకు ఈ కాటల్నికోవో వెలుపలగా నున్నది. 17 జర్మను విమానములు, విమానయంత్రసామగ్రి, ఒకగూడ్సు రైలునిండ నున్న టాంకులు ఇచ్చట చిక్కెను.

కాటల్నికోవో ప్రదేశమునకు రాస్టావునుండివచ్చిన ఆరు శత్రుడివిజనులు నిలువలేక వెనుకకు పోవుచున్నవని రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు. ఈసేన అనేక భాగములుగ చీల్చబడినది. రషియను లింత త్వరగా ఇక్కడికు వత్తురని శత్రువు అనుకొనక పోవుటవల్ల అతనికి అత్యంతమగు విస్మయము కలిగెను, బలము కూడదీసికొని మయాస్కీకై చేవులను రాబట్టుకొనుటకు తిరుగుదాడి గావించెను. అది ఫలవంతమగునట్లు కనుపించదు. స్టాలిన్‌గ్రాడునగరములో స్థానికి ప్రదేశమున మరి 12 శత్రురక్షణ స్థానములు భగ్నమయ్యెను.

మాస్కోరంగం

మాస్కోరంగంలో ఓలెలువద్ద రషియను సేనలు విజృంభించి వరోనెజు రంగ ఉత్తర భాగము వంకకు త్రోసికొనుచు రాగలవని తెలియుచున్నది.

ఇతరరంగములు

స్మాలెన్స్కు రంగములో వెలికీల్యూకీ ప్రదేశములో రెండు ముఖ్యస్థానములను శత్రువు వదలిపెట్టెను.

కాకాసస్‌రంగం తూర్పుభాగమున నాల్చికుకుఆగ్నేయమునకొన్నిచోట్లలో రషియనులు ఆధిక్యం సంపాదించగలిగిరి. ఒక పట్టణములో వీధులలో పోరాటము సాగుచున్నది.

రషియా ఉత్తర ఆర్కమున మూర్మాన్స్కుపై దాడిచేయలేన శత్రువిమానములు మరలింపబడినవి.

వాడీఎల్ షెబీరవద్ద పోరాటం

కైయిరో, డిశంబరు 29:—

లిబియా పడమటిభాగమగు త్రిపోలిటానియాలో బ్రిటిషువారు తమ సేనను సర్టికి 50 మైళ్ల పడమర క్రొత్తవ్యూహముగా అమర్చుచున్నారు. వాడీఎల్ షెబీర్ పల్లమువద్ద జరుగుచున్న పోరాటంలో శత్రువు విశేషకాలము నిలుకబడజాలకు.

అక్షరాజ్యాలతో చిలీ సంబంధం తెగతెంపులు

సాంటియాగో డీ చిలీ, డిసెంబరు 29:-

అక్షరాజ్యాలతో చిలీదేశం బహుశా జనవరి 10 వతేదీలోగా రాజకీయసంబంధాలను త్రెంచుకోగలదని "డిఫెన్సా" అను సాంటియాగో పత్రిక సూచించుచున్నది.

వర్లీజెయిలులో రాజకీయ ఖైదీలపై లాతీఛార్జి

(:)

అహమదాబాదులో పోలీసులవైధృతి

అహమదునగరులో బాంబుప్రేలుడు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, డిశంబరు 29:—

బొంబాయిలో వర్లీలో శాశ్వతికముగా యేర్పరచబడిన చెరసాలలో నిన్న మధ్యాహ్నము 100 మంది రాజకీయ ఖైదీలు ఉత్తరువుల నుల్లంఘించి తమ గదులలో నుండి జయిలు ఆవరణలోని ఖాళీస్థలములోనికి వెళ్లిపోయిరి. మరల గదులలోకి వెళ్లుటకు వారు నిరాకరించిరి. పోలీసువారు లాతీఛార్జీ చేసిరి. కొందరిని మోసుకొనిపోయి గదులలో కూర్చుండబెట్టిరి. లాతీఛార్జీలో కొందరికి దెబ్బలు తగిలెను. వారిని జయిలు హాస్పిటలులో నుంచి చికిత్సచేయుచున్నారు.

పోలీసువారిమీద ద్రావకము

అహమదాబాదు, డిసెంబరు 29:—

నేడు అహమదాబాదులో ఒక వీధిలో నెవరో పోలీసువారిమీద ద్రావకమును చల్లిరి. ఒక కనిస్టేబుకు కొద్దిగా గాయములు తగిలినవి.

అహమదాబాదు మిల్లులో మంటలు

నేడురాత్రి 2 గంటలప్పుడు అహమదాబాదులో ఒక బట్టలమిల్లులో బట్టలశాఖలో మంటలు లేచినవి. వాటిని వెంటనే చల్లార్చిరి.

సినీమాహాలువద్ద బాంబుప్రేలుడు

పూనా, డిశంబరు 29:—

అహమదునగరులో నేడు రాత్రి ఒక సినీమాహాలులో ప్రదర్శనము జరిగినది. విరామ (యింటర్వెల్) సమయంలో సినీమాహాలు ప్రదర్శనమువద్ద ఒకబాంబు పేలినది. సినీమాహాలు మేనేజరుకును మరిపెక్కుమందికిని గాయములు తగిలెను.

బెంగుళూరులో సభల నిషేధం

బెంగుళూరు, డిశంబరు 29:—

"బెంగుళూరు నగరములోను కంటోనుమెంటులోను 1943 జనవరి ఫిబ్రవరినెలలలో కూడ సభలను వూరేగింపులనుజరుపగూడదు" అని నేడు జిల్లామేజిస్ట్రేటు ప్రకటించెను.

స్థానిక ఫ్రెంచి గవర్నరుతో ఒడంబడిక

జెనరలు డిగాల్ అమెరికా ప్రయాణము - రూజ్‌వెల్టు ప్రకటన

డాకరకు అమెరికారాయబారవర్గం రాక

లండను, డిసెంబరు 29:—

ఫ్రెంచి సోమాలీలాండు డీగాలీ పక్షంతోను మిత్రమండలి దేశములతోను జేరినది. దీనితో ఆఫ్రికాలోని ఫ్రెంచి కాలనీలన్నియు మిత్రమండలి పక్షం చేరినట్లయినది.



బ్రిటిషు ప్రభుత్వ ప్రకటన

ఈ సందర్భంలో నేడు బ్రిటిషు విదేశాంగ కార్యాలయమునుండి యీ క్రింది ప్రకటన వెలువడెను:—

బ్రిటిషు సేనాధిపతి మేజరు జెనరలు ఫ్రాన్స్, సెయిరోలీలో డీగాలు ఫ్రెంచి సేనల ప్రతినిధి యం ఛాస్సెలుకలసి ఫ్రెంచి సోమాలీలాండు అక్టింగు గవర్నరు జెనరలు డూపాంతో ఒక ఒడంబడికపై సంతకములు చేసిరి. ఆ ఒడంబడికప్రకారం ఫ్రెంచి సోమాలీలాండు మిత్రమండలి రాజ్యములతోను డీగాలీ పక్షమున నేరునట్లు అంగీకరించెను. ఈ ఒడంబడికపై జెబెలీలో డిసెంబరు 28 ఉదయం 8-15 గంటలకు సంతకములు జరిగెను.

ఈ ఒడంబడికపై సంతకములు జరిగినపుడు జెనరలు లీజెంట్లి హాం ఉండెను. ఫ్రెంచి కాలనీలలో పనిచేస్తున్న యం. బాయరుడెలు గారిని ఫ్రెంచి సోమాలీలాండు క్రొత్త గవర్నరుగా నియమించిరి.

జెనరలు డిగాల్‌గారి అమెరికా ప్రయాణం

జనరలు డీగాల్‌గారు త్వరలో అమెరికాకు రానున్నారను సమాచారం కూడా రూజ్‌వెల్టుఅధ్యక్షుడు ఈవార్త స్థిరపరచెను. డీగాల్ సేనాని అమెరికాకు రాక పూర్వం జిరాడ్ సేనానితో సంప్రదించి వస్తారనియు రాయిటరుకు తెలిసెను.

డాకరుకు అమెరికా సైనిక రాయబార ఆగమనం

లండను, డిసెంబరు 29:—

రెండవ అమెరికా సైనిక రాయబారము డాకరుకు అరుదెంచెనని మొరాకో రేడియో యీ వాళరాత్రి ప్రకటించెను.

జనరలు ఫిట్జరాల్డుగారి నాయకత్వమున మొదట అమెరికను రాయబారము యిటీవలే డాకరుకు వచ్చెను. మొదటి రాయబారంకంటె ముఖ్యమగు యీ రెండో రాయబారం అమెరికారియరు అడ్మిరలు నాయకత్వంక్రింద విమానంలో యిపుడు ఉత్తరఫ్రెంచిఆఫ్రికా చేరినది. ఫ్రెంచివారికిని అమెరికనులకు పరస్పరముగా సైనికసహాయము చేసుకొనే విషయములకు నిపుణులు యిపుడు చర్చిస్తున్నారు. ఈ సైనిక రాయబారంతోపాటు డాకరుకు ఒక క్రొత్త అమెరికను రాయబారి కూడా వచ్చిరి.

కుమారైకు నెహ్రూ లేఖ

(*)

పంపుటకు వీలులేదని ప్రభుత్వనిర్ణయం

రెండునెలలపాటు విమర్శన

'హిందూ' పత్రికా న్యూఢిల్లీ విలేఖరి ఆ పత్రికకు ఈక్రిందివార్త పంపిరి:—

కుటుంబానికి, స్వంతానికి సంబంధించిన వ్యవహారాలనుగూర్చి కాంగ్రెసు నాయకులు ఉత్తరాలు వ్రాసుకోవడానికి స్వాతంత్ర్యం ఇచ్చినామని ప్రపంచంఅంతా ప్రభుత్వం చాటుకున్నారు. గాని ఇచ్చట తెలుసుకున్న విషయాలను గమనిస్తే ఇందుకు భిన్నంగా వ్యవహారాలు నడుస్తున్నట్లు తెలుస్తుంది. అల్మోరాలో పండిత జవహర్‌లాల్ నెహ్రూ గారు బొంబాయి రాజధానిలో ఒక నోటనుండి ఆయన కుమార్తెకు ఇందిరకు జాబువ్రాసిరట. ఆ జాబును బొంబాయి ప్రభుత్వం సం॥ రాష్ట్రం ప్రభుత్వానికి పంపగా ఒక సెక్యూరిటీ ఖైదీ ఇంకో సెక్యూరిటీ ఖైదీకి వ్రాసిన జాబు వాళ్లసంబంధం తండ్రి బిడ్డ లైనప్పటికి అందజెయ్య వచ్చునా- అనే పెద్ద మీమాంస ఆ రాష్ట్రప్రభుత్వానికి తట్టిందట. రెండు నెలలు వారు తర్జనభర్జనలు చేసి (ఎంతమంది ఆఫీసర్లు చూచినా, పరిశీలించినా ఆ జాబును ఆమెకు అందజెయ్యటం ఈ పరిస్థితులలో యుక్తంగాదని నిర్ణయించుకున్నారట.

(2.వ పేజి చూడుడు)

అఖిలభారత హిందూమహాసభ

ప్రారంభదృశ్యాలు

విషయనిర్ణయసంఘంలో చర్చింపబడు తీర్మానాల సూచన

అధ్యక్షునకు స్వాగతము

కాన్పూరు, డిశంబరు 29:—

నేడు జి. ఐ. పి. ఎక్స్‌ప్రెసు ట్రెయినులో సావర్కరుగారు కాన్పూరు రైలుస్టేషనుకు వచ్చిరి. అక్కడ సన్మానసంఘసభ్యులను ప్రతినిధులను పెక్కువేలమంది పౌరులును సావర్కరుగారికి ఘనతమైన స్వాగతము నిచ్చిరి.

మహాసభ ప్రారంభం

భారతహిందూమహాసభ 24 వ వార్షిక సమావేశము నేడు మధ్యాహ్నము ప్రత్యేకముగా నిర్మించబడి చక్కగా నలంకరించబడిన పెండాలులో సావర్కరుగారి అధ్యక్షత కింద ప్రారంభమైనది. సభాభవన మంతయును ప్రజలతో పూర్తిగా నిండిపోయినది. 500 మంది ప్రతినిధులును 15000 మంది ప్రేక్షకులును సభకు వచ్చిరి.

పతాకోత్సవం

సావర్కరుగారి ఆరోగ్యము సరిగాలేదు. వారు చాల నీరసముగా నున్నారు. వారిని వలంటీరు లాకర్సీలో కూర్చుండబెట్టి సభాభవనము ప్రధాన ద్వారమువద్దనుండి జండా కొయ్యవద్దకు తీసుకొనివచ్చిరి. అచట జయజయధ్వనులు మిన్నుముట్టుచుండగా సావర్కరుగారు హిందూమహాసభ పతాకమును లేవనెత్తిరి.

స్వాగతోపన్యాసము

సన్మానసంఘాధ్యక్షులు లాలాలక్ష్మీపతి సింఘానియాగారు రవంతరము ప్రతినిధులకును ప్రేక్షకులకును స్వాగతము నొసగిరి.

అధ్యక్షోపన్యాసము

సావర్కరుగారు సాయంకాలము 5¼ గంటలకు అధ్యక్షోపన్యాసమును నడువుటకుపక్రమించిరి. వారు వేదికపైకిరాగానే గంభీర హర్షధ్వనులు చెలగినవి. సావర్కరుగారు బలహీనులుగా నుండుటచే నొక కుర్చీమీద కూర్చుండియే అధ్యక్షోపన్యాసమును చదివిరి.

అఖండభారతదేశ పటము

అఖండభారతదేశపటము పెండాలు ప్రధానద్వారమువద్ద నుంచబడెను. ఇండియాను విభజించగూడదను విషయమునకు ప్రాముఖ్యము నొసగుటయే దీని ఉద్దేశము.

(2 వ పేజి చూడుడు)

కో - ఆపరేటివు హ్యాండ్‌లూంవారి వస్త్రములు

ధోవతులు! ధోవతులు!

మన్నుగడలోను, నాణ్యదనములోను

మిల్లు రకాలకంటె శ్రేష్ఠమైనవి

శేలం, జయంకొండం, మన్నార్‌గుడి, ఘనమేడు, కల్లిడైకురిచి, నారాయణవరం మొదలైన ప్రసిద్ధ కేంద్రములలో తయారుచేయబడినవి

మద్రాసు, ట్రిప్లికేను 2/38, పైగ్రాప్సు రోడ్డునందలి మా అమ్మకపు యెంపోరియములోను యితర మా 15 యెంపోరియములలోను అమ్మబడును.

మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివు సొసైటి, లిమిటెడ్.

1/159 మౌంట్‌రోడ్, మద్రాసువారి ప్రకటన.

ART in Industry Exhibition 1943

పారిశ్రామిక కళాభిమానులు.

ఆనంద బజారు పత్రిక, హిందూస్థాన్ స్టాండర్డు, టాటా, బెంగాల్ కెమికల్, బర్మా - షెల్, సిమెంట్ మార్కెటింగ్ బోర్డు, డన్లప్, జనరల్ మోటర్స్, ఇండియన్ టీ, రివర్ బ్రదర్స్, మహాలక్ష్మి కాటన్ మిల్స్, మెటల్ బాక్స్, రైల్వే బోర్డు, కే. డి. కాసూరి, తాతా ఆయిల్ మిల్స్, సైమ్సు ఆఫ్ ఇండియా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, గవర్నమెంట్ ఆఫ్ బాంబే, నేషనల్ వార్ ఫ్రంట్.

1942 పారిశ్రామిక కళా వార్షిక సంచిక.

ఇందులో ఉత్కృష్టమైన సూచనలతో గూడిన వ్యాసములు, అనేక చిత్రములు ఉన్నవి.

బర్మాషెల్ కార్యాలయములు అన్నింటివద్దను దొరుకును.

ప్రతి వెల రు. 2-8-0

కళా విద్యార్థులకు: ప్రతివెల 8 అణాలు

బహుమతి పోటీలో పాల్గొనేవారు 'ఎంట్రీలను సర్ జె. జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్, బొంబాయికి పంపవలసిన గడువు 1943 జనవరి 9.వ తేదీవరకు పొడిగింపబడినది.

★ ★

విద్యార్థులకుగాను అదనముగా మరియొక రు. 1,000-ల ఉపకారవేతనములు-మొత్తము నాలుగు-ఇవ్వబడినది. దీనితో ఉపకారవేతనము ఈ పారితోషికములను యిచ్చేవారు, ఏ. ఏ. జస్టన్‌వాలా, సర్ హోమీ మెహతా, ఇంపీరియల్ టుబాకో కంపెనీ ఆఫ్ ఇండియా, తాతా సన్స్ లిమిటెడ్.

★ ★

1943 ప్రదర్శనపుబహుమతుల మొత్తము రు. 13,000-లు మించి వున్నది.

నిర్వహణ బాధ్యత వహించినది బర్మా-షెల్

BSK110 TC

ఉచితము

అందము, స్థైర్యము, వర్ణము, కాంతిలోను కేవలం బంగారాన్ని పోలియుండు మా స్టెర్లింగ్ న్యూగోల్డుతో చేయబడిన ఆభరణాలను అమ్ముచు, పెట్టుబడి లేకుండా, సులభముగా సంగా రోజుకు రు 10/-లు గడించుకొనగోరువారు, ఒక జత గాజులు, ఒక జత చెవిపోగులు, ఒక జత ఉంగరాలు, ఒక జత చెవిపైపోగులు, ఒక జత గుండీలు గల మా శాంపిలు సెట్టుకై వ్రాసుకొనుడు. పోస్టేజి తదితరఖర్చులకు గాను ముందుగా అ. -/13/- ల స్టాంపులను పంపవలెను. ఏజన్సీమరతులు, వివరాలు ఉచితంగా పంపబడును S (2-94)

STERLING NEW GOLD CO.,
(A. Pt.) P. B. 262, LAHORE.

అమ్మకము

గవర్నరుగారి బండీ లాగుటకు,

జట్కా లాగుటకు, స్వారీ చేయుటకు దాసుగా తర్ఫీదు చేయబడిన 5 సం॥ వయస్సు ఏడుసంవత్సరముల యీడుగల ఒక పోలీ అమ్మబడును. వివరములకు, వి. ఎం. పిల్లై, C/o మూకీ బెస్టాట్ అండ్ కో, నెం. 2/141, మౌంటురోడ్డు, కేథడ్రల్ పోస్టు, మద్రాసు.

కావలెను

ఒకరోజుకు 40 మొ॥ 75 టన్నులు

గింజలు తీసిన వేరుశెనగను పిండులకు ఆయిల్ యెస్సెల్లరు పరికరాలు కావలెను. రెండుగాని లేక నాలుగు గాని ఎక్సెల్లర్లు, 400/440 వోల్టులు 50 సైకిల్సు ఎ. సి. మూడు ఫేజులమీద పనిచేయు, సరియైన ఎలక్ట్రిక్ మోటార్లు, తదితర పనిముట్లు కూడ నుండవలెను. వివరములకు బాక్సు నెం. 1425 c/o ఆంధ్రపత్రిక, మద్రాసునకు వ్రాసుకొనుడు.

టెండరు నోటీసులు

మద్రాసు కార్పొరేషను

ఈ దిగువ ఇన్‌స్టిట్యూషనులకు 1943-44 సం॥రమునకు ఆహారపదార్థములు యితరవస్తువులు, దేశీయ ఔషధములు, దుర్వాయువులను పోగొట్టు మందులు వగైరాలను సరఫరా చేయుటకు టెండర్లును, "జూ" లోపల 1943-44 సం॥రములో శాఖీహోటలును పెట్టుకొనుటకు ఆఫర్లును, ది 11-1-1943 సంవత్సరము మధ్యాహ్నం గం 3 ల వరకు, మద్రాసు కమీషనరుగారిచే రిస్పన్ స్థవనములలోనివారి ఆఫీసునందు తీసుకొనబడును.

నెం. 8-వ ఐటమునకు మినహా, మిగతా ఐటములన్నిటికి, వివరములు, మరతులుగల టెండరుఫారములు ఫారం ఒకటింటికి రు. 1 చొప్పున హెల్త్ఆఫీసరుగారివద్ద దొరకును. పదరు మొత్తము వాపసుచేయబడదు. మచ్చులను పంపవలసినదని కోరినచోట్ల టెండరుదారులు పదరు మచ్చులను పంపవలెను. మచ్చులను పంపకున్నచో యే టెండరుగాని విచారింపబడదు.

"జూ" లో హోటలులకు సంబంధించిన వివరాలన్నీ హెల్త్ఆఫీసరుద్వారా తెలిసికొనవచ్చును.

(1) తండియార్పేటలోని ఇన్ ఫెక్షస్ డిసీజెస్ ఆస్పత్రికి ఆహారపదార్థములు.
(2) రాయపురంలోని రాజా సర్ రామస్వామిమొదలియార్ లైయింగ్-ఇన్-ఆస్పత్రికి ఆహారపదార్థములు.
(3) నీదలగృహమునకు ఆహారపదార్థములు.
(4) జూలాజికల్ గార్డెన్సులో జంతువులకు, పక్షులకు ఆహారపదార్థములు.
(5) శిశురక్షణాకేంద్రములు మరియు ఆరోగ్యశాఖయొక్క ఇన్‌స్టిట్యూషన్‌లన్నిటికి నాన్-పెయిట్ వస్తువులు, డ్రెస్సింగ్ వస్తువులు.
(6) దుర్వాయువులను పోగొట్టు మందులు.
(7) ఆయుర్వేద, సిద్ధ, యునానీ డిస్పెన్సరీలకు దేశీయ ఔషధములు.
(8) "జూ" లో హోటలును నడుపుటకు ఆహ్వానింపబడిన కాంటరర్లవద్దనుంచి ఆఫర్లు.

రిస్పన్ స్థవనములు 23-12-1942 } జి. పుల్లారెడ్డి, కమీషనరు.

బహిష్టు (రిజిస్టర్డు) ఒక్కరోజులో లభిస్తున్న తక్కువధరకు, ఎంతాలంబంత్రికం కన్నా ఫలితం లేదు. గర్భ నిరోధానికి నిశ్చయమైన మందు. కూ. 2-8-0. కాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Dr. B K. BHADURY, Sirajganj.
(Bengal) B. A. R.

కాశ్మీర్ దగ్గు కషాయము, ఆయానముకు, క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ మార్గశిర బ॥ నవమి 1942 సం॥ డిసంబరు 31 గురువారం

సూ॥ న తె 6 0 హ ప 9 40 వర్జ్యం సా 5-40 మొ 7-16 కు.

బ॥ దశమి 1943 జనవరి 1 శుక్రవారం

సూ॥ ద తె 4-59 చి ప 9-40 వర్జ్యం ప 3-10 మొ 4-44 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ డిసంబరు 30 తేది బుధవారము

'స్టాండర్డు' గుడ్డ

యుద్ధసమయంలో జనసామాన్యాని కంతటికీ అందుబాటులో వుండేటటువంటీ, చౌకగా లభించేటటువంటీ 'స్టాండర్డు' బట్టలను ఉత్తరదేశంలోని మిల్లుల ద్వారా తయారు చేయించటానికి భారత ప్రభుత్వం వారొక విధానాన్ని ఏర్పాటు చేశారు. మధ్రాసు ప్రభుత్వంవారు ఈ స్కీమును మన రాష్ట్రంలో అమలు జరిపే విషయమై కొన్నిమార్పులు తలపెట్టినట్లు రూఢిగా తెలుస్తున్నది. చెన్నరాష్ట్రమందలి ప్రధాన గృహపరిశ్రమల్లో చేనేత పరిశ్రమ వొకటి. మిల్లుల ద్వారా ఈ చౌకరకపు బట్టను తయారు చేయించి మార్కెటులో పెట్టటంచేత, ఇప్పుడిప్పుడే తిరిగి కోలుకుంటున్న చేనేత పరిశ్రమకు దెబ్బతగులుతుం దన్న వుద్దేశంతో, భారతప్రభుత్వంవారి స్కీము యథాతథంగా ఈ రాష్ట్రానికి వర్తించ నక్కరలేకుండా, మదరాసు ప్రభుత్వం తమ స్వంత స్కీము వొకదాన్ని తయారు చేస్తున్నట్టు తెలియవచ్చింది. ఈవిషయంలో మదరాసు ప్రభుత్వంవారి వుద్దేశం శ్లాఘనీయ మనటానికి సందేహం లేదు. దేశానికి కావలసిన గుడ్డ యావత్తూ మిల్లుల్లో తయారవటం అసాధ్యమైన పని. అందులో యుద్ధ సమయంలో సైనికుల అక్కరలను అందు పాటించవలసి వుంటుంది కాబట్టి, కేవలం మిల్లులపైనే ఆధారపడటం కూడా అంత వివేకవంతం కాదు. మదరాసు ప్రభుత్వంవారు సంకల్పించిన విధానం వల్ల ఈ రాష్ట్రంలో చేనేత పరిశ్రమపైన జీవించే అనేక వేల మంది పని వాండ్లకు ఇప్పటికంటె ఎక్కువగా జీవనాధారం ఏర్పడుతుంది. అందుచేత, రాష్ట్రప్రభుత్వంవారి విధానాన్ని మేము ఆమోదిస్తున్నాము.

ఐతే, ఈ సందర్భంలో ప్రభుత్వం వారికి మా దొక సూచన. చేనేతగాండ్లవలెనే మన రాష్ట్రంలో నూలు వడికే స్త్రీపురుషులు వేలూ, లక్షలూ వున్నారు. ప్రభుత్వంవారు మిల్లునూలుతో చేనేత మగ్గాలపైన తయారుచేయించే 'స్టాండర్డు' బట్టకంటె రాట్నపునూలుతో నేయబడిన ఖద్దరుగుడ్డ కొంచెం ప్రియంగా వుండవచ్చు. ఐనప్పటికీ, ఖద్దరు వ్యాప్తిని ఎక్కువ చేయడంచేత నూలు వడికే లక్షలకొలది పేదవారికి ఒక పూటైనా కడుపునిండా తిండి ఏర్పడుతుంది. మదరాసు ప్రభుత్వంవారిదివరకే ఏటేటా ఖద్దరు పరిశ్రమకు కొంత విరాళ మిచ్చి ప్రోత్సహిస్తున్నారు. ఖాదీ పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వంవారు మరింత తోడ్పడవలసిన అవసరం ఇప్పు డేర్పడింది. ప్రభుత్వంవారి అవకాశాన్ని విని యోగపరుచుకోవాలని మా కోరిక.

అపార్థము

హిందూ మహాసభాధ్యక్షులైన శ్రీ వినాయక దామోదర సావర్కర్ గారు కాన్పూరు మహాసభలో కావించిన వుపన్యాసంలోని ప్రధానాంశాలను నిన్నటి మా సంపాదకీయంలో చర్చించాము. అటు తర్వాత మా కందిన వారి సమగ్రోపన్యాసం పరిశీలించిన పిమ్మట శ్రీ సావర్కరుగారు వెల్లడించిన కొన్ని అభిప్రాయాలను విమర్శించవలసిన అవసరం కలిగింది. పాకిస్థానవిధానాన్ని ప్రతిఘటించవలసిన అవసరాన్ని గురించి హిందూ మహాసభాధ్యక్షుడికీ మాకూ అభిప్రాయ భేదమే లేదు. ఈ విషయమై కాంగ్రెసు కూడా తన నిశ్చితాభిప్రాయాన్ని అలహాబాదు తీర్మానంద్వారా స్పష్టంచేసే వుంది. ఐనప్పటికీ, శ్రీ సావర్కరుగారు తమ వుపన్యాసంలో అధిక భాగం, కాంగ్రెసును నిందించటానికి వినియోగించారు. బూటకజాతీయవాదు లని కాంగ్రెసువారిని తెగడటంలో శ్రీ సావర్కరుగారు జాతీయసమస్యలపట్ల కాంగ్రెసు వైఖరిని చక్కగా గ్రహించలేకపోయిరేమో అన్న అనుమానానికి తావిస్తున్నది.

ముస్లిం లీగు నాయకుడైన జిన్నాగారికి కాంగ్రెసు తరఫున గాంధిజీ వ్రాసిన లేఖకు శ్రీ సావర్కర్ గారు అపార్థం చేయటం వింతగా కనుపించకపోదు. 'సత్వర స్వరాజ్య సంపాదనకుగాను ముస్లింలీగు కాంగ్రెసుతో కలిసి పాటుపడి నట్లయితే, బ్రిటిషు ప్రభుత్వం తన చేతుల్లోవుండే అధికారాన్నంతటినీ, యావద్భారతదేశం తరఫున ముస్లింలీగుకు వొప్పజెప్పటానికి కాంగ్రెసుకు ఏ విధమైన ఆక్షేపణా లేదని' గాంధిజీ వ్రాసిన మాటలకు శ్రీ సావర్కర్ గారు అపార్థం కల్పించి, ఇది హిందూసంఘానికీ, జాతీయతకూ విద్రోహ మన్నారు. కాని, మహాత్ముడు దాని క్రిందనే వ్రాసిన వాక్యాన్ని సరిగా అర్థం చేసుకున్నట్లయితే శ్రీ సావర్కరుగారి తప్పుతో వనుపడివుండరు. గాంధిజీ వ్రాసిన వాక్య మిది: "ప్రజల తరఫున" ముస్లింలీగు స్థాపించగలట్టి ప్రభుత్వాన్ని కాంగ్రెసు ప్రతిఘటించదు సరికదా, ఆ ప్రభుత్వంలో కాంగ్రెసు తాను కూడా పాల్గొంటుంది. (కొటేషనులు మావి) 'ప్రజలతరఫున' అన్నప్పుడు గాంధిజీ అభిప్రాయం భారతదేశంలో వుండే హిందువులు, ముసల్మానులు మొదలైన సమస్త ప్రజల తరఫునా ముస్లింలీగు స్థాపించగల ప్రభుత్వ మనే. అలాంటి ప్రభుత్వం ముస్లింలీగుచే స్థాపించబడితే నేం, వేరొకపక్షంచేత స్థాపింపబడితే నేం, జాతీయ ప్రభుత్వం కాక మానుతుందా? తాను ప్రభుత్వం ఏర్పరచవలసివస్తే, కాంగ్రెసు మొదలైన అన్నిపక్షాలయొక్క సహకారాన్ని ఆశించక తప్పదని జిన్నాగారే అనలేదా? రానురాను శ్రీ ఆచార్యుల వారివైఖరి ఏవిధంగా మారినప్పటికీ, జాతీయప్రభుత్వానికి జిన్నాగారిని ప్రధాన మంత్రిగా చేయటానికి కాంగ్రెసు అంగీకరిస్తుంది అని వెనకొకమారు అన్నప్పుడు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారి అభిప్రాయం కూడా యిదే. అందుచేత శ్రీ సావర్కరుగారు కాంగ్రెసు విధానానికి గాని, గాంధిజీ మాటలకు గాని, లేని అర్థాలను కల్పించనక్కరలేదు. జాతీయతకు భంగం కానట్టి, హిందూ, ముస్లాను

శత్రువిమానం కూల్చిన వైమానికుని కథనం

కలకత్తా ఎ. ఆర్. పి. వారికి ప్రత్యేక సదుపాయాలు

శత్రు విమానాన్ని కూలగొట్టిన వైమానికుడు

కలకత్తా, డిసంబరు 29:—

బ్రిటిషు రాయలు విమానదళము వింగు కమాండరు ఓ. నెయిలు డి. ఎస్. సి. గారు కలకత్తా నగరముమీద బాంబులను వేసిన జపాను విమానములలో నొకదానిని మొట్టమొదట పడగొట్టిరి. దీనిని గురించి వీరు నేడు పత్రికల విలేఖరుల సభలో నిటుల తెలిపిరి:-

యుద్ధవిమానములను నడుపుటలో జర్మనీవారికంటె జపానువారే (పైలటులు) చాల సమర్థులు. వీరు థక్కా మొక్కాలకు వారికంటె హెచ్చుగా నిలువగలరు కాని, వారికిని వీరికినికూడ ప్రత్యేకప్రావీణ్యము లేదు. ఇప్పటివరకును ప్రతిసారియును మిక్కిలి స్వల్పసంఖ్యగల జపాను విమానములు మాత్రమే కలకత్తామీద బాంబులు వేసెను. వీటికి సహాయముగా ఘయిటరులు రాలేదు. 25 వ తేదీ రాత్రి జపాను విమానములు రెండు తెగలుగా వచ్చినవి. వీటి సంఖ్య మిక్కిలి తక్కువగానే యుండెను. వీటిలో నొకదానిని నేను పడగొట్టితిని. ఇవి యే ప్రాంతమున బాంబులు వేయుచున్నవో నాకు తెలియలేదు. వైరెనులధ్వని వినబడుటకు పూర్వమే మన విమానములు ప్రతిసారియును పైకి ఎగిరి శత్రువిమానముల నెదుర్కొనుటకు సిద్ధముగా నుండును.

మొదటి హెచ్చరిక మాకే

శత్రువిమానముల రాకనుగురించి హెచ్చరించుటకు నగరమునకు చెలువల నొక అన్వేషకదళ మున్నది. ఈదళమువారికి మొదట శత్రువిమానములు కనబడినవెంటనె వారు మా విమానదళమునకే సిగ్నలుద్వారా తెలియజేసెదరు. వెంటనే మావిమానములు పైకెగురును. అటు పిమ్మట నే అనగా శత్రు విమానములు కలకత్తామీదకే వచ్చుచున్నవని నిర్ధారణగా తెలిసిన తరువాతనే సైరెనులు వూదబడును."

కలకత్తా ఏ. ఆర్. పి. సభ

దేశరక్షణశాఖా మంత్రి సంతోషకుమార బాసూగారి అధ్యక్షతకింద నేడు కలకత్తా సెంట్రలు ఏ. ఆర్. పి. సంఘసభ జరిగినది. ఇపుడు జరుగుచున్న దాడులను గురించి యీ సభలో చర్చించబడెను.

"ఏ. ఆర్. పి. దళములో జీతగాండ్రకు దినబత్తెములను సమకూర్చుటకు వలంటీరుల కందరికిని న్యాయమైన ధరలకు ఆహారపదార్థములు విక్రయించుటకు స్టాపు వారికికూడ దినబత్తెములు ఇచ్చుటకు ప్రతి పేటలోనుకూడా ఏ. ఆర్. పి. సంఘములన్ స్థాపించుటకు." సభలో కొన్ని సూచనలు చేయబడెను.

చిటగాంగులో జపానువిమానములకు నష్టము

ఢిల్లీ, డిసెంబరు 29:—

ఇండియా దొరతనమువారిటుల ప్రకటించిరి.

"ఈ నెలలో జపాను విమానములు చిటగాంగులో విమానశాలమీద బాంబులను వేయుటకు వచ్చినపుడు అనుకున్న ఆస్ట్రేలియా విమానదళమువారు జపాను విమానముల కధికమైన నష్టమును కలుగజేసిరి. కలకత్తాలోవలెనే చిటగాంగులోకూడ మిత్రమండలి రక్షణ ఏర్పాటులు హెచ్చుగా నున్నవని జపానువారిపుడు తెలుసుకొనిరి.

కలకత్తానుంచి కాందిశీకులు

చెన్నపురి, డిశంబరు 29:—

నిన్న ఉదయం ఇక్కడకువచ్చిన కలకత్తా మెయిలులో మలబారు వాసులైన 100 మంది రక్షణార్థులు చిన్నమూటలతో వచ్చారు. వారు రైలులైనులెంటబడి కొన్ని మైళ్లు నడచి ఇంకోచోట స్టేషనులో రైలెక్కి వచ్చామని చెప్పారు.

కలకత్తాపై దాడుల వివరాలు

సకాలంలో ప్రకటింప వీలులేక పోయినది

ప్రభుత్వం అవకతవక ఏర్పాటులపై 'స్టేట్సుమను' విమర్శ

కలకత్తా 'స్టేట్సుమను' 28వ తేదీ సంపాదకీయంలో యీవిధంగా వ్రాసెను:—

కలకత్తా విమానదాడి వార్తల ప్రచురణ విషయములో యేదో ఒక యేర్పాటు అవసరంగా చేయవలసి ఉంటుంది. అందుకు ఆలోచించటానికి ఒక సంవత్సరం వ్యవధి ఉండెను. ఈనెల బాంబులపడటం ప్రారంభం కాకముందే ప్రజలకు యెప్పటికప్పుడు అందుకు సంబంధించిన వార్తలు తెలిసేటట్లుగా ఒక కార్యాచరణ విధానాన్ని సిద్ధంచేసి ఉంటారని అంతా అనుకున్నారు. కాని యింతవరకు అట్లాంటి దేమీ కనబడకపోగా అంతా మూలకుడుగా ఉన్నట్లు కనబడుతున్నది. ఇతరచోట్ల అటువంటి యేర్పాట్లు చేయటానికి వ్యవధి తక్కువగా ఉన్నప్పుడే యిటువంటి మూలకుడుపని ఖండింపబడియుండెను. కలకత్తామీద క్రిస్మసు రోజుకు ముందురోజు నాల్గోదాడి జరిగిన తరువాతే దాన్నిగురించిన అధికారవార్త కలకత్తా పత్రికలకు 12 గంటలు ఆలస్యంగావచ్చెను. అదైనా 40 మాటలలో క్లుప్తంగా ఒక ప్రకటన వచ్చెను. దాడి యెంతోముందుగా శీఘ్రత్వరలోనే ముగిసిపోయెను. పత్రికలలో రాత్రింతా పనిచేస్తున్నవారు తమకేమి జరిగిందో తెలిసినా ఉదయం పత్రికల్లోదాడి జరిగిందని వేయటానికైనా వీలయ్యేటట్లు అధికారుల అనుజ్ఞ రాలేదు. ఆఉదయం అందరికీ కలకత్తా మీదదాడి జరిగినట్లు తెలిసినా ఆ వార్త లేకుండానే పత్రికలుఅమ్మబడెను. ఇది పరిహాసాస్పదమైన విషయం. ఇట్లాగైతే పత్రికలకు గుస్సాపరిస్థితి యేర్పడకుండు. పత్రికలు ప్రజలయెడ నిర్వర్తింపవలసిన విధులున్నవి ఉన్నవిగదా!

ఫోటోల ప్రచురణలో భేదం

ఇదొక్కటే గాదు విమర్శనీయాంశం. ఒకపత్రికలో ఒక అధికారి యీ దాడులకు సంబంధించిన ఫోటోగ్రాఫులను వేయవచ్చునంటే మరో పత్రికలో మరోఅధికారి కూడదనెను. ఇదివరలో మేము వ్రాసినట్లు మూడోసారి దాడిజరిగిన తరువాత న్యూఢిల్లీనుంచి చేసిన ప్రకటనలో రెండు ముఖ్యవిషయాలు తప్పగా ఉన్నవి. ఆ విషయం కలకత్తాపౌరులకు దెలుసు. ఢిల్లీ వందలమైళ్లదూరంలో న్యూఢిల్లీలో ఉన్న అధికారులే యీ తప్పులకు ముఖ్యంగా బాధ్యులనజాలము. కాని యిటువంటి అవకతవకలు జరుగకుండ రాదు. ప్రజల ధైర్యవిశ్వాసాలను చూరగొనే పద్ధతి యిది కాదు. వదంతులను నమ్మనద్దని యెన్నో మాసాలనుండి హెచ్చరించుచుండిరి. ఎవరును నమ్మకోరటంలేదు. ఆ విషయంలో వారు దృఢంగానే ఉన్నారు. వారలనందు నమ్మవచ్చు. కాని అధికారులు వెంటనే నమ్మకమైన వార్తల నీయకుండా యేమేమి జరిగినో విషయాలన్నీ తెలుపకుండాపోయేటట్లయితే వదంతు లెక్కువగాక తప్పదు.

పట్నంలో మిగిలిన జనమంతా గూడా యీ బాధను సహించి ఉన్నారు. వదంతులు తక్కువగా ఉండినట్లైతే యెంతో శాంతంగా ఉండేవారు. నిజంగా పట్నంలో జరిగిన నాశనము బహుకొద్దన్నీ, జనసమ్మర్దం కొద్దన్నీ అయినా వదంతులు విపరీతంగా ఉండటంతో భీతి కలుగుతుంది. ఏ. ఆర్. పి. వారు చేస్తున్న పని ప్రశంసనీయంగానే ఉన్నది. సైనికంగా గూడా మంచి యేర్పాటులను జేసినట్లు జనం నమ్మకంగానే ఉన్నది. ఒక వార్తలప్రచురణ విషయంలో ఢిల్లీ అధికార వర్గంవారు ప్రవర్తించే పద్ధతి విషయంలో మాత్రం సందేహాలు కలుగుతున్నవి.

కొమార్తికు నెహ్రూ లేఖ

(1-వ పేజి తరువాయి)

ఈలోపుగా ఇందిర ఆరోగ్యం కొంతవెనుకబట్టిందట. డాక్టరు పరీక్ష చేశాక ఆరోగ్యం సరిగా లేకపోయినా విశేషం మార్పులేదని పెద్దవ్యాధి ఏమీ లేదని డాక్టరు రిపోర్టు కాసే నెహ్రూగారికి ఒకటి పంపినారట. ఆమెఆరోగ్యాన్ని గూర్చి ఆయనకు తెలపటం ఇదే ప్రథమం.

అన్నిరాష్ట్రాలలో నిబంధనలు ఒకే తరహాగా లేవని స్పష్టమౌతోంది. లేకపోయినట్లయితే నెహ్రూగారి జాబును లక్నోకు బొంబాయిప్రభుత్వం పంపేది కాదు. ఆయనకుమార్తెకు జాబువ్రాసుకో కూడదనే రెస్ట్రిక్షనులు విశేషమేమంటే ఆయనజాబు ప్రకాశనమగుని రాష్ట్రంలో పరిస్థితి కొంత చక్కబడినది. కాబట్టి పెస్టుఆఫీసు ఖైదీల వ్యవహారం కొంత సుఖంగా యుద్ధామని యు. పి. ప్రభుత్వం అనుకున్నారట. అది ఆటోబరువాటిమాట అయినా అందరినీ బిడ్డను ఒకే క్యాంపులో ఉంచదామని ఎవ్వరికీ తట్టకపోయింది.

హిందూమహాసభ

(1-వ పేజి తరువాయి)

నేటి సర్వసభ్యసమావేశము మొత్తము 2½ గంటలసేపు మాత్రమే జరిగినది. సావర్కరుగారు ఉపన్యాసము చదువుట సాయంకాలము 6½ గంటలకు ముగిసినది. సభ్యులందరును మిక్కిలి శ్రద్ధతో ప్రశాంతముగా వినిరి. కడపటి వాక్యములను వారు చదివినప్పుడు హర్షధ్వనులు మిక్కిలి అధికమైనవి.

విషయ నిర్ణయ సంఘసభ

రేపు వుదయమున 11 గంటలకు విషయ నిర్ణయసంఘసభ జరుగును. ఈసభలో 12 తీర్మానములనుగురించి చర్చ జరుగును. పాకిస్థాన్, ప్రత్యేకక్షేమగరాయబారములను జరుప ఏర్పరుపబడిన వుపసంఘమును రద్దు చేయుట మొదలైన విషయములనుగురించి సభ్యులు చర్చించెదరు. పాకిస్థానునుగురించి తీర్మానముల నుపపాదించెదమని అయిదుగురు సభ్యులు తెలియజేసి యున్నారు. ఈ అయిదు తీర్మానములును పాకిస్థానకు ప్రతికూలముగానే వున్నవి.

ఇతరపక్షములతో రాయబారములను జరుపుటవలన నిదివర కెట్టిలాభమును కలుగలేదు. ఇటుపైని కూడా నెట్టిలాభమును కలుగదుగనుక రాయబారములను జరుపుటకు ఆగస్టునెలలో ఢిల్లీలో మహాసభ వార్షికదిన ఉపసంఘమును రద్దుచేయవలెను. అను తీర్మానము నుపపాదింపకొందరు నోటీసు ఇచ్చియున్నారు.

ఉద్యోగుల మార్పులు

చెన్నపురి, డిసెంబరు 30:—

శ్రీ పి. రామచంద్రరావునాయుడు, (ఆక్టింగ్ అడ్మినిస్ట్రేటరుజనరల్ మద్రాసు) అనంతపురం జిల్లాజడ్జిగ నియమించబడిరి. శ్రీ ఆర్. వి. ఎతిరాజులు, (ఆర్. డి. ఒ) ఒంగోలునుంచి శ్రీ కాకినాడ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగ నియమించబడిరి. వారి స్థానే శ్రీ కె. కె. దాస్. ఒంగోలు ఆర్. డి. ఒ. గ నియమించబడిరి.

శ్రీ కె. కేశవరావునాయుడు, గుంటూరు ట్రెజరీ డిప్యూటీ కలెక్టరు, కర్నూలు కలెక్టరుకు పర్సనల్ అసిస్టెంటుగ నియమింపబడిరి.

ఆర్. పి. కపూరుగారు ఐ. సి. ఎస్. రాజమండ్రి సబుకలక్టరుగ నియమింపబడిరి.

జె. పేరిగారు ఐ. సి. ఎస్. డిశంబరు 20 నుండి జనవరి 17 వరకు సెలవొసంగబడిరి.

రాకపోకలు

మదరాసు, డిసెంబరు 30:—

డి. యస్. స్ట్రాతీయగారు నిన్న చెంగ్లూరునుండి మదరాసుకు వచ్చిరి.

సింహళపుహైకోర్టు న్యాయమూర్తి సోర్సెట్జిగారు కొలంబోనుండి నిన్న చెన్నపురికి వచ్చిరి.

ఇండియను సైనార్టు సొసైటి

రేపు 31 వ తేదీ గోఖ్లేహాలులో సాయంత్రం 5-45 గంటలకు సంగీతరత్నాకర అరియకుడి రామానుజయ్యంగారి పాట కచ్చేరీ జరుగును. మైసూరు దొడయ్యగారి వీడెలు, పాలఘాటు మణి అయ్యరుగారి మృదంగం.

కాందిశీకుల భత్యాలు

బర్మా మలయాలనుండి వచ్చిన కాందిశీకులకు ప్రభుత్వంవారు యింతవరకు యిస్తున్న అలవెన్సులు జనవరినుండి యింకో ఆరు నెలలవరకు యిచ్చుటకు ఇండియా ప్రభుత్వంవారు అంగీకరించిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసంబరు 30:—12-30 గం

పవరను 1-కి	(టోసుధర)	47-6-0
పవరను 1-కి	(చిల్లరధర)	47-8-0
పెట్లా బంగారు	(తులం)	64 6-0
గోల్డుమూసా తులము 1-కి		63-12-0
సీసువెండి తులము 100-కి	(రెడీ)	98-12-0
వండి తులం 1-కి		1-0-6

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి ధీయుసిందూరము మంచి బలమును కలుగజేయును శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) వారి కుష్టు - సుఖ - చర్మ - బొల్లి వైద్యమధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట నిశ్చయమని పెట్టి కేవలము వీలోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే. వివరములకు.— (4-65)
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

రూ 60,000 ల ఆభరణాలు
యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు అందరికి తెలియుటకు ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు, ఒకజత చెవిపోగులు ఒకజత ఫాన్సీగాజులు, 2 ఉంగరాలు గల ఒక శాంపిలు సెట్టును మార్కెటింపు తీసివేయక ముందే వ్రాసుకొనువారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి. ఈ బంగారం గీటురాతిపై అసలు బంగారంవలె వుంటుంది, అసలు బంగారముతో కలుస్తుంది. బొమ్మలుగల క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితం. H (2-118)

MINERVA GOLD CORPORATION.
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

రు 1500/- లు రొక్క బహుమతి
శంకట్ హార్క్-కవచము

ఈ కవచమును ధరించినచో ఎటువంటి సంకట కార్యమునుగూడ సులభముగా చేసికొనవచ్చును. భార్యా భర్తలకు అన్యోన్య ప్రేమ అతిశయించును. దుష్టగ్రహములు బారినుండి తప్పించుకొనవచ్చును. పరీక్షలు, వ్యాపారము, వ్యాజ్యము, లాటరి, పందెము, ఉద్యోగము, పుత్రసంతానము, మొదలైనవాటిలో జయముకల్గి మంచి బిళ్వర్యము చేకూరును. ఇది అబద్ధమని రుజువుచేయువారికి రు1500/-లు రొక్కబహుమతియివ్వబడును. ఖరీదు రు 1/9/-లు రు 4/-లకు 3 యివ్వబడును. పోస్టేజి అ. 5 లు వేరు. 8 (2-118)

SHRI KUMAR SWAMI
(A. Pt.) P. B. 261, Lahore.

సౌభాగ్య నికేతనము
కాకినాడ

వరుడు కావలెను

సుప్రసిద్ధ బ్రాహ్మణ (తెలగాణ్యశాఖ) సత్సాంప్రదాయ కుటుంబమునకు చెందిన మూడవతియు, సుజనతియు, గృహకృత్యములయందు నేర్పరియు, చదువు వ్రాయుట యెరిగిన 16 సం॥ ప్రాయముగల విశేషంగుణవిశిష్ట బ్రహ్మచారుడు బ్రహ్మచారుడు తగిన వరుడుకావలెను

వధువు కావలెను

సుప్రసిద్ధ బ్రాహ్మణ (తెలగాణ్యశాఖ) సత్సాంప్రదాయ కుటుంబమునకు చెందిన 30 సం॥లోపు వయస్సు గలిగి విద్యాధికోన్నతులు గల గవర్నమెంటు జాయిదు ఉద్యోగములో నెల 1 కి రు 40/-లు సంపాదించుకొనుచున్న వరుడు బ్రహ్మచారుడుకు తగిన బాలికసంతతు కావలెను. శాఖాభేదములు లేవు. పూర్తివి రములు (ఫొటోలు) తోపై అడ్రసునకు వ్రాయవలెను.

మంచికంటి వెంకటరత్నమ్మ,
కార్యదర్శిని.

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు:
1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు బ్రహ్మాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చి గాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారా గాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

మలబద్ధము, అజీర్ణము
మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొలి వాటిని పూర్తిగా కాలవిశేషనమును చక్కగా కలిగించుటకు రోజాపుష్ప లేహ్యము వాడుడు. మధురమయినది. 15 రు॥ డబ్బి అ 12/- వి.పి.చార్జి అ 7/- పి. శి. ఏ. అండ్ కంపెనీ, 2 ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

అతిమూత్రము
అతిమూత్రమునకు శ్రేష్ఠమయిన నివారిణి. కోపల్ట్రా పాటెన్ (పేటెంటు) లో నేషనల్ లేబొరేటరీవారిచే రిజిష్టరుచేయబడి కంట్రోలు చేయబడు చున్న కొత్తఔషధము. వివరములుగల పుస్తకము ఉచితము. ఫ్లైయిస్టులు: అప్పా అండ్ కో, మద్రాసు.
COPALTRA & CO., LTD.
34, New Bhatwadi St.,
Bombay. 4.
కోపాల్ట్రా

ఉ చి త ం

మా జి క్ మి ర్ర ర్



మీరు పురుషులైనను, స్త్రీలైనను దొంగిలించిన ఆస్తిని, దాగియున్న ధనాన్ని, మీరు జబ్బునుంచి కోలుకోగల్గేది లేనిది, మీభవిష్యత్తు, దుష్టగ్రహాలనుంచి తప్పించుకునే మార్గాలు, మీరు తలపెట్టింది కొనసాగేదిలేనిది, తెల్సుకోవచ్చును. మరణించిన మీ బంధు మిత్రులతో మాట్లాడగలరు. అది నిరుపయోగమైనచో మీ డబ్బు వాపసుచేయబడును. వెల రూ. 2/4. ప్రత్యేకమైనది రూ. 3-15-0 పోస్టేజి వేరు. దూరదేశాలవారు అడ్వాన్సు పోస్టేజి పంపవలెను.

ఉ చి త ం. మొదటి 500 ల ఖాతాదార్లకు మాత్రమే

మీ ధర్మాయిటర్ని పారెయ్యండి. ప్రతి అర్జీదారుతోను పుష్పాన్ని కొలిచే సాధనాన్ని కనికట్టు పద్ధతిపై తయారు చేసినదాన్ని ఉచితంగా పంపుతాము. తెందునిమిషాల్లో జ్వరం, మనోదౌర్బల్యము, నరాల బలహీనత, విరేచనబద్ధకము మొదలైనవాటి నన్నిటిని తెల్పుతుంది. తప్పక నేడే వ్రాసుకోండి. 12 (2-124)

Manager THE BENGAL MESMERISM HOUSE
129 DHARIWAL, (PUNJAB)

తలవెంట్రుకలను పెంచును

రీటా కురుర్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన "హెయిర్ టానిక్".

తలవెంట్రుకలు గాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, వేసుకొనుట, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పని చేయును. వేలకువేలువాడి గుణమును పొందియున్నారు. మీరుకూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిచోట దొరకును.

వెల సీసా 12 అణాలు.

రీటా హెయిర్ టానిక్

HEYCOCK

VETO COMPANY, 131, BROADWAY, MADRAS.

GRIMAULT's SYRUP

గ్రి మా ల్టు సి ర ప్

బిడ్డలకు యువకులకు

దగ్గులు-రొక్కువడికం-రొంప-శైత్యం-నయంచేస్తుంది. క్షయవ్యాధినుంచి కాపాడుతుంది.

DISTRIBUTORS FOR INDIA: SMITH STANISTREET & Co. LTD.

CALCUTTA - BOMBAY - AMRITSAR - LUCKNOW

P. G. M. WASHERS

ప్రత్తినుండి గింజలు తీయుటకు

జి. పి. ఎం. పేపర్ వాషర్లు

వాడినచో మంచి ఫలితం చేకూరును-మితవ్యయమైనది.

ఇతర వివరాలకు వ్రాసి కనుగొనుడు:—

సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

ఆర్. నెన్‌సీ అండ్ కో.,

157-161, జవేరి బిల్డింగు, ప్రిన్సెస్ వీధి,

పోస్టుబాక్సు నెం. 525, బొంబాయి.

Telegrams: "RENCOM." టెలిఫోన్ : 31200.

ప్రాతినిధ్యములేనిచోట్ల సబ్-ఏజంట్లు కావలెను.

వసంతకుసుమాకరం.

మధుమేహము (DIABETES), అతిమూత్రము, రాచకురుపులు, శుక్లనష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.

తులం రూ. 20.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

కేటలాగు ఉచితము.

ఆంధ్రదేశ వార్తలు

పంటల దుస్థితి — చిల్లరకు కరవు

(మా విలేఖరులవద్దనుంది)

అనంతపురంలో క్షామపరిస్థితులు

అనంతపురము, డిశంబరు 26:—

అనంతపురముజిల్లాలో కాలపరిస్థితి చాల అధ్వాన్నముగా నున్నది. కుప్పీ పైర్లు పూర్తిగా విఫలమైనవి. వరిపంట కూడా చాలా తక్కువ. పశుగ్రాసముకూడా చాలా భాగములలో దొరకుట కష్టముగానే యున్నది. ఈ పరిస్థితులవల్ల అధికారులు అనేక ప్రదేశాలలో రోడ్డు అభివృద్ధిపనులు మొదలనునవి ప్రారంభించినారు. ఉరవకొండ దగ్గర పాల్తూరువద్ద క్షామపరిస్థితిని కన్గొనుటకు నేటినుండి టెస్టువర్కు ప్రారంభించినారు. కల్యాణదుర్గం, అనంతపురం తాలూకాలలో కూడ రోడ్డుపనులు ప్రారంభింతురని తెలిసినది. ఆహారధాన్యములను పరిసర రాష్ట్రాలనుండి తెప్పించుటకు గూడ ప్రయత్నించుచున్నట్లున్నది.

భీమవరంలో చిల్లర స్వాధీనపరచుకొనుట

భీమవరం, డిసెంబరు 28:—

భీమవరం పోలీసు సబు-ఇనస్పెక్టరుగారైన శ్రీ బి. వీరాస్వామి నాయుడుగారు నిన్నటిదినం, స్థానికవర్తకులు, శ్రీ తటవర్తి పెద వీరరాఘవులు, పూసర పుబుల్లి వెంకట సుబ్బారావు, సంకా నారాయణమూర్తిగార్ల యొక్క పాపులలోని చిల్లర రు 21-1-0, రు 22-7-0, రు 13-0-3 మొత్తముల చిల్లరను స్వాధీనముచేసుకొనిరి. గత సాయంకాలం వారిని అరెస్టుచేసి, వారి స్వంతపూచీమీద విడిచిపెట్టిరి.

తెనాలిలో అధికధరలకు గోదుమలు అమ్మినందులకు జరిమానా

తెనాలి, డిసెంబరు 28:—

తెనాలిలో హోత్తూరు రంగయ్య యను వర్తకుడు అధికధరకు గోదుమలు అమ్మినందులకు తెనాలి డిప్యూటీ కలెక్టరు పి. శివశంకరం పిళ్లెగారు విచారించి 100 ల జరిమానా విధించిరి. జరిమానా కెల్లించనిచో 3 మాసముల శిక్ష అనుభవించుటకాగున తీర్పు చెప్పిరి.

పెద్దాపురంలో చిల్లరకు సోదాలు - అరెస్టులు

పెద్దాపురం, డిసెంబరు 27:—

నిన్నటిదినమున స్థానిక సబుమేజస్ట్రీటు పోలీసు సిబ్బందితో కొంతమంది వర్తకుల ఇండ్లను ఆకస్మాత్తుగా సోదాచేసినారు. సుమారు 7000 రూపాయి నాణెములు (విక్టోరియా మొదలైనవి) చిల్లర దొరకినది. వారిని అరెస్టుచేసి సబుజైలునందుంచిరి. యీ దినము స్థానిక డిప్యూటీ కలెక్టరు వారు వారందరిని జామీనుమీద విడుదల కావించిరి.

మార్కాపురంలో పంటలస్థితి

డిసెంబరు 27:—ఈ పట్టణమున నున్న పౌరులు విశేషముగ, బీదకూలీలు ఏలాటి ఆహారధాన్యములు దొరకక చాల అవస్థలకు లోనగుచున్నారు. పట్టణమున ఆహారధాన్యములు లేమిచే అలజడిగ నున్నది. యిందులకు కారణము రాగులు, సజ్జలు, జొన్నలు వగైరా ధాన్యముల నిలువలు లేవు. బియ్యమునకు కూడ కరవుగ నున్నది. బాగుగ రవాణాసౌకర్యములు ఉండి పంటలు పండిన కాలములో కూడ ఈ పట్టణము యితర ప్రాంతములపై ఆహారధాన్యముల కాధార పడవలసినదే. ఈ మాసంలో యింతవరకు బియ్యం దిగుమతులు లేవు. కాన, త్వరలో ప్రభుత్వమువారు తగు చర్య గైకొని ఆహారధాన్యములు త్వరలో సప్లయిచేసిన ప్రస్తుత పరిస్థితులు ఉపశమించును.

చిల్లర కరవు

ఈ పట్టణమున చిల్లర సరిగా దొరకుట లేదు. చిల్లరలేని కారణముచే చిల్లరతో అవసరమగు పనులు వాయిదాలు పడుటలో ఆలస్యము కలుగుటో కలుగుచున్నది. హోటళ్లలో కూడ 'చిల్లర లేనివారు టిఫిన్ ముందుగా అడిగి తీసుకొనవలెనని' 'చిల్లర యిచ్చుట దొరకదు. చిల్లర ఉండిన టిఫిన్ దొరకును' అని బోర్డులు వేయుచున్నారు.

ఆదవానిలో ధాన్యం కరవు

ఆదవాని, డిసెంబరు 25:—

ఆదవానిలో ధాన్యం దొరుకుట చాల చిక్కుగనున్నది. మరల అగ్గిపెట్టెల ధరలు అధికమైనవి. బియ్యం, జొన్నలు మొదలగు ఆహారపదార్థముల వెలలు అధికమైనవి. బీదలు బ్రదుకుట చాల దుర్భరమైనది. చిల్లరకు మరీ కరవు యేర్పడినది.

కృష్ణాజిల్లాబోర్డు ఆర్థికస్థితి

విద్య, వైద్యశాఖల తగ్గింపు

(స్వకీయవిలేఖరి)

బందరు, డిసెంబరు 27:—

1942-43 సంవత్సరపు రివైజ్డు బడ్జెటు 1943-1944 సంవత్సరపు బడ్జెటు అంచనాల వల్ల కృష్ణాజిల్లాబోర్డుకు వచ్చిన ఆర్థిక లోటులను సరిజేయుటకును, ఆర్థికముగా చక్కబెట్టి నామినేటెడ్ బోర్డును నిర్మించుటకు, ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నటులను బడ్జెటు ఆర్థికలోపములను సవరించుటకు ప్రభుత్వమువారు లోగడ బోర్డు స్పెషల్ ఆఫీసరుగా నుండి రావుబహదూరు సి. జె. పాల్‌గారు చేసిన రిట్రెంచ్‌మెంటులకన్న హెచ్చుగా జర్గుటకును, దీనికి ఫలితముగా సుమారు 200 మంది ప్రాథమికోపాధ్యాయుల బర్తరపు చేయబడుదురనియు, మిడిల్ స్కూళ్లు కొన్ని మూయబడుననియు, రూరల్ వైద్యశాలలు కొన్ని మూసివేయబడుననియు, ఇంజనీరింగు డిపార్టుమెంటు యొక్క ఒక సబుడివిజన్ తీసివేయబడునని తెలియుచున్నది. ఇందువిషయమై అజ్వైజరుగారు చేయు సిఫార్సులనే బోర్డు స్పెషల్ ఆఫీసరుగారు చేయుదురనియు, బోర్డువారి స్వయంనిర్ణయము లుండవని కూడ తెలియుచున్నది.

గుంటూరు జిల్లాబోర్డు ఆర్థికదుస్థితి

గుంటూరు, డిసెంబరు 27:—

గుంటూరు జిల్లాబోర్డు ఆర్థికదుస్థితి యింకను అట్లనే యున్నదనియు, 1942-43 వ బడ్జెటు (ఆదాయ, వ్యయ పట్టిక) 3 లక్షలు లోటున్నదనియు, గుంటూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారు ఈ లోటును సరిచేయుటకై ప్రస్తుతము జిల్లాబోర్డు అన్ని శాఖలమీద ఖర్చులను తగ్గించుచున్నారని తెలియుచున్నది. ఇదివరకే జిల్లాబోర్డు విద్యాశాఖయందు తగినటువంటి 'తగ్గింపు' విధానమును ఆచరణలో పెట్టియున్నారు. కావున ఈ పరిస్థితులలో ఈ గుంటూరు జిల్లాబోర్డు పునరుద్ధరింప బడుటకు వీలులేదని తెలియుచున్నది. (స్వ. వి.)

FREE

EARN Rs TEN PER-DAY. You can easily earn Rs 10 - per day without any investment in your spare time. No labour No secrecy. Thousands have been benefitted. Ask for samples. Full particulars sent FREE.

LONDON C. COMPANY.
P. B. No. 165, (A.P.M.)
LAHORE.

ఉల్లాసముగల పిల్లలు కుటుంబమున కానందము. లివర్ & స్ప్లీను వ్యాధి నుండి లివరైట్సుతో కాపాడుడు.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు: తణుకు వలి గోదావరి.

ఓంపానా

నూతన జీవితమునకు అమెరికన్ టానిక్

వివరములకు:—

ఈస్టరన్ కెమిస్ట్ చేంబర్ ఆఫ్ మెడిసిన్స్

పో. బా. నెం. 250, మద్రాసు.

8 చైనాబజారు, మద్రాసు.

కెమిస్టులు, డ్రగ్గిస్టు లందరివద్ద దొరకును.

జన్మ నిగ్రహం

సుఖజీవ్యము లంటకుండుటకు, జన్మ నిగ్రహమునకు అమెరికన్ రబ్బరు సాధనములు వాడుకొనవచ్చును. స్త్రీలది రు. 2-8-0. పురుషులవి 6 పెట్టెరు 2-8-0 పేటలాగు ఉచితము.

Dr. A. S. Murthy, Chicacole.

ప్రతిదినము దంతధావన చేయుటకు ప్రఖ్యాతి వహించిన బాలాంజనేయ డిపోవారి

"భాస్కర్ పండ్లపొడి"

విడిపొట్లము 1-కి రు. 0-1-0

కాకినాడ స్టాకిస్టులు: చిట్టూరి రంగయ్య అండ్ సన్సు పనలపూడి సత్యంగారు

రాజమండ్రి స్టాకిస్టులు: అరవ రామస్వామి అండ్ సన్సు ప్రతిపట్టణములో స్టాకిస్టులు కావలెను

వివరములకు, డిస్ట్రిబ్యూటర్లు:- జగదీశ్ & కంపెనీ, కాకినాడ.



డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లలో క్రమరీతిని డబ్బును మదుపుపెట్టుడు.

తన్మూలమున మనవైనితులకు గూర్చవలసిన అయుధ సామగ్రి . . .

అత్యంతశీఘ్ర గమనముగల యానముల సహాయమిచ్చుటపనార . . .



బారతీయ పరిశ్రమకు శీఘ్రాభివృద్ధి కల్పించుచు . .

పేరుకొంటి ప్రజలకు పనులు కల్పింపగల్గెదము, తదనంతర విజయముచేకూరి నప్పుడు.

యుద్ధ విజయమునకు సహాయపడినందులకును, బుద్ధికుశలతతో—లాభదాయకముగ—ధనమును వినియోగింప గలిగినందులకును నీవు చాల సంతోషింతువు.

డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లు

★ ఇండియా గవర్నమెంటు హామీ ఇచ్చినది.

★ ఏవేళనైననూ డబ్బుగా మార్చుకొనవచ్చును.

★ ప్రతి రు. 10లకును రు. 3-9-0ల లాభం.

వి పోస్టాఫీసులలో నైనను లభ్యమవును

డాక్టర్ల ఖర్చు కంటె
సబ్బులకగు ఖర్చు
తక్కువగా నుండును

అసహ్యమైన మచ్చలు వగైరాలకు డాక్టర్లను సంప్రదించేకన్న చౌకపాటి సబ్బులో మీ చర్మాన్ని ఆరోగ్యంగాను, నునుపుగాను, మెత్తగాను వుంచుకొనటం లక్కువఖర్చుతో కూడుకున్న విషయము. మైసూరు శాండల్ సబ్బు శీఘ్రంగాను, అమోఘంగాను పనిచేస్తుంది. దాని మీగడవంటి నురగను తగిలిన వటనే, వల్లని మచ్చలు మటుమాయమగును. సున్నితమైన సుగంధంగల యీ సబ్బును నేడే వాడుడు అన్నిచోట్ల దొరకును.

మైసూరు శాండల్ సబ్బు

దీనికి వేరే మార్గములేదు....

దగ్గునుగాని
పడిసెమునుగాని
సిరోలిన్/రోచ్‌తో
నిలిపివేయుడు. లేకున్న!! నిర్మూలింపబడదు

సిరోలిన్/రోచ్

బూనా ప్రాంత పోరాటం

జపానీయుల తిరుగుదాడి యత్నం భగ్నమైనది

చుట్టుముట్టబడ్డ జపానుసేనలదుర్గతి

లండన్, డిశెంబరు 30:—

వైస్రాయి సహకారి మిత్రసేనలప్రధాన కార్యాలయం ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

బూనా ప్రాంతంలో చుట్టుముట్టబడ్డ జపానుసేన వరుసగా రెండోరోజు తిరుగుదాడిచేసి తప్పించుకొనేందుకు గావించిన యత్నము భగ్నమొనర్చబడెను.

జపానుసేనల దుర్గతి

గడాలుకెనారులో సప్లయిమార్గం లేకుండే జపానీయసేనలు ఆహారపదార్థము కొరవు వల్లను రోగాలవల్లను మిక్కిలి బాధపడుచున్నట్లు యీవాళ అధికారరీత్యా తెలుపబడెను. ఆరువారాలనుండి వారికి సప్లయిలు అందలేదు.

టిమారుదీవిపై దాడులు

టిమారుదీవిలో కొత్తవైమానిక స్థావరాలను నిర్మించుకొనే వ్యవధి కొంతేనే జపానీయులకు సగకుండా ఆస్ట్రేలియన్ వైమానికులు టిమారులో శత్రుస్థావరాలను ఎడతెగక బాంబుచేస్తున్నారని తెలుపబడుచున్నది. ఈ దీవిలో ఈశాన్యభాగమున గల లైడ, ఫ్యులోరో అను స్థలములను మిత్రవిమానాలు ప్రతిరోజు బాంబుచేసెను. రెండు రోజుల క్రితం జరిగిన దాడులలో లాగాగ్రామంలో భవనాలు తగులబడేట్లు బాంబులు వర్షింపబడెను. అక్కడి శత్రువుకు విశేషనష్టం చేకూరెను.

హూవేలో జపానీయుల విజృంభణ

నాలుగు పట్టణాలు పట్టుకొనిరి

చుంకింగ్, డిశెంబరు 29:—

హూపే అనావై పరిహద్దువైపు జపానీయులసేనలు విజృంభించి క్వాంగ్‌ట్సి, టైహు, సుసంగ్, లోషీన్ అను పట్టణాలను పట్టుకొన్నవని ఒకప్రకటన తెలుపుచున్నది.

చైనీయుల ప్రతిఘటన

హాంకో కియాంగులమధ్య హూంగ్సి నది ఉత్తరబడ్డున టాపిచాన్ కొండలవైపు ముందుకు తోసుకొనివచ్చిన జపానీయుల మూడుసైన్యములందు అత్యంతతీవ్రంగా ఎడిన శత్రుసేనను చైనీయులసేనలు నిలువరించి తీవ్రముగా తిరుగుదాడిచేసి చీక్‌షాన్ అను స్థలమును జపానీయులనుండి తిరిగి పట్టుకొనెనని ఒక చైనీయసైనికాధికారి నేడిక్కడ చెప్పెను. శత్రువుయొక్క పశ్చిమ సేనకూడా నిలువరింపబడెననియు దక్షిణ భాగముయొక్క సేనమాత్రం యింకా ముందుకు నడుస్తున్నదనియు ఆ అధికారి తెలిపెను.

లాషియోవై బాంబులు

చుంకింగ్, డిసంబరు 30:—

బర్మారోడుమీదనుండే లాషియో యిటీవల 8 రోజులలో నాల్గుమారు బాంబు చేయబడెనని యీవాళ చైనాలో స్టిల్వెల్ సేనాని ప్రధానకార్యాలయమునుండి చెప్పిన ప్రకటన తెలిపెను. అమెరికను విమానాలు డిశంబరు 27 వ తేదీన బర్మాలో జపానీయుల స్థావరాలను బాంబుచేసెనని ప్రకటన తెలుపుచున్నది.

నంద్యాల కేసుల విచారణ

గుంటూరు నిర్బంధితులు వేలూరుకు పంపబడిరి

(మా విశేషకులవద్ద నుండి)

గుంటూరు, డిసెంబరు 29.—

నిన్న సాయంకాలము శ్రీయుతులు డా॥ యస్. నీలపతిరావు, మద్దిపాటి వెంకటరంగయ్య, చావలి సూర్యనారాయణగార్లను గుంటూరు సబ్‌జైలునుండి, పోలీసువారు వెల్లూరుకు తీసుకొని వెళ్లారు.

శ్రీ అల్లూరి సుబ్బారెడ్డిగారిపై కేసు

నంద్యాల, డిసెంబరు 27:—

శ్రీయుత అల్లూరి సుబ్బారెడ్డిగారిని (తురిమెళ్ల వాస్తవ్యులు) ఆక్షేపణీయ కరపత్రములను వుంచుకొని యుండినందులకు గాను అరెస్టుచేసియుండిరి. ఇపుడు వారిజీటు బెట్టిరని తెలియుచున్నది. కేసు విచారణకై శ్రీయుత సుబ్బారెడ్డిగారిని మార్కాపురమునకు దీసుకవెళ్లియున్నారు.

శ్రీయుత సత్యనారాయణగారి కేసు

శ్రీయుత సత్యనారాయణగారి (సెలవుపై నుండిన పోలీసు కానిస్టేబుల్) కేసు విచారణ (ఆక్షేపణీయకరపత్రముల పంచినందులకు) గురువారం రోజున స్థానిక జాయింటు మేజస్ట్రీటు అను యస్. సుబ్రహ్మణ్యం ఐ. సి యస్. గారి ఎదుట జరిగెను. ప్రాసిక్యూషను సాక్షులందరును క్రాసు పరీక్షకు గావింపబడిరి. కేసు డిశెంబరు 31 వ తేదీకు వాయిదా వేయబడెను.

యంత్రాలకు వేరుశనగ నూనె

ప్రభుత్వపరిశోధనల ఫలితం

మదరాసు, డిశెంబరు 29:—

డీయిసెలు ఇంజనులకు వేరుశనగనూనె ఉపయోగించి పనిచేయుపరిశోధనలు ఇదివరకు గిండీకాలేజిలో జరిగినవి. 100 నుండి 150 గంటలవరకు అవి పనిచేసినవి. 1000 గంటలవరకు ఒకలిస్టరు 12.5 హార్సుపవరు యంత్రమును నడిపించుచూచిరి. దాని ఫలితమును ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించిరి:—

ఇంజను నడక ప్రారంభించుటకు ముందు వేరుశనగనూనె పనికిరాదు. కనుక ఒక పైంటు డైసిలు ఆయిలుతో ఇంజను స్టార్టుచేసి తరువాత వేరుశనగనూనె పోసి, నడిపించవచ్చును. ఇందుకై చిన్నడైసిలు ఆయిలు టాంకు పెద్దటాంకుప్రక్కన అమర్చాలి. 1000 గంటల పరిలో మొదటి 118 గంటలపుడు కన్న ఆఖరు 10 గంటలలో వేరుశనగనూనె యెక్కువఖర్చయింది. మొత్తంపై యంత్రం 12.9 బి. హెచ్. పి. శక్తితో పని చేసింది.

రాయలసీమ పండిత పరిషత్తు

హిందూపురం, డిసెంబరు 28:—

శ్రీ పి. నారాయణాచార్లుగారి అధ్యక్షతను రాయలసీమ పండిత పరిషత్తు నాల్గవ సమావేశం ఇవాళ ఉదయం ఇక్కడ ప్రారంభమైనది. శ్రీ ఎస్. రాఘవచారిగారు సభను ప్రారంభించిరి. శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు అనివార్య కారణములచే సభకు రాలేకపోయినందున కె. వి. రెడ్డిగారు గ్రంథప్రదర్శనమును ప్రారంభించిరి. శ్రీ టి. రంగాచారిగారు వార్షిక నివేదికను చదివిరి.

మోటారు యింజనీర్లు

రాయల్ యిండియన్ నేవీలో యుద్ధమున్నపర్యంతమున్నూ తరువాత ఒక సంవత్సరమువరకున్ను మోటారు యింజనీర్లు III, IV, V ల ఉద్యోగములకు ఖాళీలున్నవి. సముద్రములో పోవు మోటారుదళమునకు యింజనీర్లుగా పనిచేయవలెను.

పెట్రోలు యింజను బండ్లనుగాని, పడవలనుగాని, డీజెల్ యింజనులనుగాని నడుపుటలోను తనిఖీచేయుటలోను అనుభవమున్నవారే దరఖాస్తు చేయవలెను.

ఉద్యోగనియమము మరియు జీతము:—

రేటు.	నెలకు స్థిరమైన జీతము రు.	నెలకు యుద్ధప్రమాదముల డబ్బు రు.	నెలకు మొత్తము రు.
ఎం. యి. V	62/8	37/8*	100/-
ఎం. యి. IV	93/12	56/4*	150/-
ఎం. యి. III	125/-	75/-*	200/-

ఉచిత భోజనము, వసతి, యూనిఫారము

* నేలమీద యున్నప్పుడున్ను, సముద్రమునీద యున్నప్పుడున్ను యివ్వబడును. ఇళ్లమీదగాని, నేలమీద ఆస్పత్రిలోగాని ఉన్నప్పుడు యీ మొత్తము యివ్వబడదు. హైయ్యర్ గ్రేడు ప్రమోషనుకు అవకాశము కలదు. అపుడు ఎక్కువజీతము రు 300/- లు యివ్వబడును. అయితే అట్టి ప్రమోషను అభ్యర్థుని స్వంత తెలివితేటలమీదను, అభివృద్ధిమీదను ఆధారపడియుండును.

దరఖాస్తులపై "మోటార్ యింజనీర్లు" అని వ్రాసి సమీపమునన్నున్న టెక్నికల్ రిక్రూటింగ్ ఆఫీసరుకుగాని లేక దిగువ అడ్రసుకుగాని పంపుకొనవలెను.

డైరెక్టర్ ఆఫ్ రిజర్వ్సు (హెచ్. ఓ.)
నేవీ ఆఫీసు,
విటాల్ హౌసు, బొంబాయి.

G D 27

ఎలక్ట్రిక్ మోటార్లు, స్టార్టర్లు, స్విచ్చులు, వైరింగ్ వైర్లు, ఇన్సులేటింగు సామాన్లు, లేనిన్సు, వర్నింగు ఎలక్ట్రోడ్సు వాటికరికరాలు మన్నికగా.

మెషినరీ, యినుపసామాను, వ్యవసాయ, పారిశ్రామిక పనిముట్లు, డ్రైవింగ్ బిల్సు, ఆయిలర్లు, స్టీమరులు, లోహాం కరిగించు మూసలు మన్నికగా.

కార్బొరేటెడు కమ్మరి, సీతారాళ్లు, తదితర కార్బొరేటెడు స్పెషలిస్టులు, డెమిగ్ వ్యవసాయపు పంపులు, యిర్రపరుల తుపాకులు నీటిపిస్టలులు.

డిజోక్ చిన్న మోటార్లు, నీటిపిస్టలులు.

వివరములకు:

ఈసన్ ఇంజనీరింగ్ కంపెనీ,

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్లు అండ్ కంట్రాక్టర్లు.

సర్ చేళికాచారిరోడ్డు, మైలాపూరు, మద్రాసు.

ఫోన్ : 8040. పోస్టు బాక్సు నెం. 95. Telegrams : "EASUN"

బ్రాంచి: వెస్టు టవర్ వీస్, మధుర.

ఉచితం

మీ స్వస్థానంలోనే కెట్టుబడిలేకుండా, తీరికసమయంలో నెలకు రూ 75 లు మొదలు రు 250 ల వరకు గడించగోరు వారు పూర్తి వివరాలకు వ్రాసుకొనుడు. ఉచితంగా పంపబడును. N (2-103)

MODERN G. INDUSTRIES,
(A. Pt.) P. B. 203, LAHORE.

మీ వెంట్రుకలను కాపాడుటకు మార్గము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన—పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.
వి. పి. ఖర్చులు వేరు.
రు. 0-0-9 స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.
అన్నిచోట్ల దొరకును.
టోల్ ఫ్రీ జంట్లు.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 2.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా

1943 లో మీ అదృష్టం!

(గ్రహముల చిత్రవిచిత్ర నడక)

1 సంవత్సరం మాసవారి ఫలాలు రు 3-8 0 వారంవారి ఫలాలు రు 10-0-0

దైవజ్ఞులు, రావినూతల ఆంజనేయులు, (జ్యోతిష-ఆర్థికశాస్త్రజ్ఞులు) కావలి.

హిందూదేశములోని బలహీనజనులకు

ఒక సుప్రసిద్ధ డాక్టరు సలహా

ఇండియాలోని జనులు ఇతర దేశీయుల కంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు. ఇటువంటి ప్రకటనలను చూచి, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టుకొనకుడు. హిందువులయొక్క బలహీనత మొదలగు వ్యాధులనుపోగొట్టి, ధాతుపుష్టి కలిగించుటకు, ఆయుర్వేద యునాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన వేలకొలది మంది కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవనవీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము గలిగినట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమునుపొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులపేరు "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పసుగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "మా "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు చేసెదము" అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల వందువెల రూ. 5/- తపాలచార్జి రు 0-8-0 ప్రత్యేకం.

సూచన:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI.

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!



..."సిజర్స్" సిగరెట్లు త్రాగక పోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణ గలవారందరికి అవి సంవత్సరాల నుండి అత్యంత ప్రియంగా వున్నవి— "సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

WILLS'S SCISSORS CIGARETTES

S/142

Printed and Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Ch